బాల్యంపై బ్యాగుల భారం ..

- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- స్థాయికి మించిన పుస్తకాల మోత
- విద్యార్థుల్లో పెరుగుతున్న అసహనం

హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త: అమ్మా ...భుజం ,వెన్ననొప్పి వస్తుంది. కాళ్లు గుంజుతున్నాయి. అంటు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన వికాస్ బ్యాగ్ టేబుల్‌పై పెట్టి విశ్రాంతికి ఉపక్రమించాడు. ఇంటికి రాగానే నీరసం, ఏమీ తినలేడు తాగలేడు. అసహనానికి గురవుతాడు. ఇదీ విద్యా సంవత్సరం ఆరంభంలో ప్రతీ ఇంట్లో పిల్లలు పలికే అవస్థల పలుకులు. ఎందుకంటే వారి వయస్సుకు మించిన పుస్తకాల బరువు మోస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ప్రీస్కూల్ (ఎల్‌కెజీ, యూకేజీ)లోని హోంవర్క్, డ్రాయింగ్ నోట్ బుక్స్ ఇస్తూ కేజీల కొద్ది బరువున్న పుస్తకాలను కట్టబెడుతున్నారు. వాటిని రోజు స్కూళ్లకు మోసుకెళ్లేందుకు పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. ఎల్‌కేజీలోనే సుమారు 7కేజీల బరువు మోయాల్సి వస్తుందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం ఊహించుకోవచ్చు. బుడిబుడి అడుగులు వేస్తూ హాయిగా చదువుకోవాల్సిన పిల్లలను పోటీతత్వం కారణంగా తల్లిదండ్రులు చదువుపేరుతో ఒత్తిడిపెంచుతున్నారు.దీంతో బాధను బయటకు చెప్పుకోలేక చిన్నారులు లోలోన మదనపడుతున్నారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కంపాక్స్, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్ ఇలా వయస్సుకు మించిన అధికభారం మోస్తున్నారు. చదువు చారెడు.. పుస్తకాలు బోలేడు అన్న చందంగా ఉంది విద్యార్థుల దుస్థితి. బరువు పెరిగే కొద్ది విద్యార్థుల్లో వెన్నుపూస నొప్పి వస్తుంది. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు భవనాల్లో ఉండటంతో మూడునాలుగు అంతస్తులు ఎక్కాల్సి వస్తుంది. రోడ్డుపై నడవడం గగనం కాగా నాలుగు అంతస్తుల భవనం మెట్లెక్కడం ఎంత కష్టమో యాజమాన్యాలు గమనించడం లేదు. పిల్లలు కాన్వెంట్ చదువులతో ఉన్నత స్థితికి చేరాలని ఆరాటపడుతారేమో కానీ వారి బరువు భారం గురించి వీసమెత్తైనా తల్లిదండ్రులుఆలోచించడం లేదు. యశ్‌పాల్ కమిటీ చేసిన సిఫార్సులు కూడా అమలు కావడం లేదు. ఏటా విద్యా సంవత్సరం ఆరంభంలో పుస్తకాల బరువుపై చర్చ జరుగుతుంది. విద్యార్థి సంఘాల ఆందోళనలు చేయడం షరా మామూలే. అయితే విద్యాశాఖ అధికారులు చిత్తశుద్ధితో సిఫార్సులు అమలు చేస్తే విద్యార్థులకు పుస్తకాల బరువుతోపాటు వారిలో మానసిక ఆందోళన తగ్గుతుంది.

తల్లిదండ్రులు ఏం చేయాలి...

విద్యార్థుల తల్లిదండ్రులు తగిన సూచనలు పాటిస్తే మంచింది. పిల్లలు ఎన్ని పుస్తకాలు తీసుకెళ్లాలి. బ్యాగ్‌బరువు ఎంత వరకు ఉండాలో స్వయంగా చూడాలి. 1నుంచి ఐదోతరగతి విద్యార్థుల బ్యాగ్‌బరువు 2నుంచి 5కేజీల వరకు ఉండేలా చూడాలి. ఐదునుంచి 10తరగతి విద్యార్థుల బ్యాగ్‌బరువు ఏడు కేజీలలోపు ఉండాలి. సాధ్యమైనంతవరకు పుస్తకాలు బరువు ఎక్కువగా ఉండకుండా చూడాలి. బ్యాగులు కూడా తక్కువ బరువు ఉన్నవి కొనుగోలు చేయడం వల్ల బరువును తగ్గించవచ్చు.

నిబంధనలు బేఖాతర్..

విద్యార్థుల పుస్తకాల బరువు ఎంత ఉండాలి..ఎలాంటి విద్యను అందించాలి. విద్యావిధానం అమలు గురించి ఒకమిటీ చేసిన సిఫార్సులు బుట్ట దాఖలు అవుతున్నాయి. ఏవిద్యా సంస్థల యాజమాన్యం కూడా సిఫార్సులను పరిగణలోకి తీసుకున్న పాపానపోవడం లేదు. విద్యాశాఖ అధికారులు కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు శాపంగా మారారనే ఆరోపణలు ఉన్నాయి. దేశంలోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 1992లో యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ యశ్‌పాల్ నేతృత్వాన సిఫార్సుకమిటీని నియమించింది. వారు దేశంలోని విద్యావ్యవస్థలల్లో అధ్యయనం చేసి కేంద్రానికి పలు సిఫార్సులు చేశారు. వాటిని కేంద్ర అమోదిస్తూ ఖచ్చితంగా అమలు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. 2005 నుంచి విద్యాహక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. ఒకటినుంచి ఐదోతరగతి విద్యార్థులు రెండునుంచి మూడు కిలోలక బరువు, ఐదు నుంచి పదోతరగతి వరకు విద్యార్థులు 5నుంచి 7కిలోలలోపు బరువు ఉండాలని సూచించింది. విద్యార్థులను యంత్రాలుగా చూడరాదని స్పష్టంచేసింది. అయినా ఏప్రభుత్వం కూడా ఆచరణలో అమలు చేయడం లేదు. విద్యాశాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదు.

హైదరాబాద్ వార్త

బోనమెత్తిన గోల్కొండ

- వైభవంగా ప్రారంభమైన గోల్కొండ బోనాలు
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు మహమూద్ అలీ, తలసాని, ఇంద్రకరన్‌రెడ్డి.
ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు
- తెలంగాణ గోల్కొండ కుమ్మర్ల బోనాల ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 500 బోనాల సమర్పణ
- ఆధ్యాత్మిక వాతావరణంలో బోనాల జాతర

మెహిదీపట్నం, జూన్ 22, ప్రభాతవార్త :

ఆషాడ మాస బోనాల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమైనాయి. చారిత్మాక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక అమ్మవారికి తొలిబోనం సమ ర్పణతో బోనాలు ఉత్సవాలు నగరంలో ఘనంగా జరుగుతాయి. గురువారం లంగర్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవానికి మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, అల్లోల ఇంద్రకరన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. మొదట పాతబస్తీకి చెందిన ఉమ్మడి దేవాలయాల నిర్వాహ కుల ఆధ్వర్యంలో బంగారు బోనం సమర్పించడం తో రాష్ట్ర మంత్రులు బంగారు బోనంకు ప్రత్యేక పూజలు

పోతురాజుల విన్యాసాలు

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రులు

నిర్వహించిన అనంతరం అమ్మవారికి సమర్పించారు. తరువాత తొట్టెల తొలిబోనం పిలిచే నజర్ బోనాలకు ప్రత్యేక పూజలు నిర్వ హించి ఊరేగింపును(ప్రారంభించారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పువాయి ద్యాలు, భక్తజనసందోహం నడుమ తొట్టెల ఊరేగింపు లంగర్‌హౌస్ చౌరస్తా నుంచి గోల్కొండ కోట వరకు సాగింది. గోల్కొండ చోటాబజార్‌లోని పూజారి ఇంట్లో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి షావలో అక్కడ నుంచి ఊరేగింపుగా కోటపైకి తరలించారు. భక్తులతో గోల్కొండ కోట కిక్కిరిసిపోవడంతో గోల్కొండ పరిసర ప్రాంతాలన్ని ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

రథం, భారీ తొట్టెల ఊరేగింపు...

గోల్కొండ బోనాల ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకొచ్చే తొట్టెల గౌళిపుర నుంచి తీసుకొచ్చారు. సంప్రదాయం ప్రకారం ఎన్నో ఏళ్లుగా తయారు చేసి గోల్కొండ బోనాలకు తొట్టెలను సమర్పించడం జరుగుతుం దని నిర్వాహకులు ప్యారసాని ప్రకాష్, శ్రీనివాస్ తెలిపారు. ఈ తొట్టెల నాలుగు ఫీట్ల వెడల్పు, 25 ఫీట్ల ఎత్తు ఉంటుందన్నారు.

భారీ పోలీస్ బందోబస్తు...

ప్రతిష్టాత్మాకమైన బోనాల ఉత్సవాల కోసం పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండ 600 మంది పోలీసు సిబ్బందితోపాటు 90 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సౌత్ అండ్ వెస్ట్ జోన్ డీసీపీ కిరణ్ కార్కే తెలిపారు. భక్తులు కోట పై వెళ్లేందుకు బారీకేడ్లు, మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటుచేశామని తెలిపారు. బోనాల ఉత్సవా లను తిలకించేందుక రాష్ట్ర నలుమూల నుంచి లక్ష లాది మంది భక్తులు తరలిస్తుండడంతో ప్రత్యేక మైన పటిష్టమైన భందోబస్తును ఏర్పాటు చేశామ న్నారు. ఈ ఉత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్, గోల్కొండ ఆలయ కమిటీ చైర్మన్ ఆలేర్ల జగదీష్ యాదవ్, కృష్ణ యాదవ్, వసంత్‌రెడ్డి, పట్లూరి రఘు, ఠాకూర్ అమర్‌సింగ్, వివిద విభాగాల అధికారులు, పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

వృద్ధుల ఉచిత వైద్య సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు

సంచార వాహనాలు : మంత్రి తలసాని

కంటోన్మెంట్,జూన్ 22 ప్రభాతవార్త: వృద్ధులకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన వృద్ధుల ఉచిత వైద్య చికిత్స సంచార వాహనాన్ని గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ డాక్టర్లు అందుబాటులో లేని ప్రాంతాల్లో పేదలు నివసిస్తున్న ప్రాంతాలలో 60 సంవత్సరాలకు పైబడిన వృద్ధుల వద్దకు ఈ వాహనం వెళ్లి ఉచిత వైద్య సేవలు అందిస్తుందన్నారు. 14 జిల్లాల్లో 17 మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాల ద్వారా వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ సిఈఓ మదన్ మోహన్,కో-ఆర్టినేటర్ స్వర్ణలత, ప్రతినిధులు సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అమరులకు వందనం

అమరుల స్ఫూర్తి నిత్యం ప్రజ్వరిల్లేలా..అమరజ్యోతి

క్యాండిల్స్ వెలిగించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త: తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా.. అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకొనేలా నగర నడిబొడ్డున అమర వీరుల స్మారక చిహ్నం ఆవిష్కరించబడింది. ఈ స్మారక చిహ్నాన్ని గురువారం రాత్రి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించారు.స్మారకం ప్రారంభోత్సవం జరిగిన సభలోనూ అమరులకు నివాళిగా వేలాది మంది విద్యుత్ దీపాలు వెలిగించారు. అమరవీరులకు నివాళిగా పోలీసులు గాల్లోకి తుపాకులు పేల్చారు. అనంతరం అమరవీరులకు సిఎం కెసిఆర్ నివాళులర్పించారు. అలాగే అమరవీరులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సిఎం కెసిఆర్, మంత్రులు తిలకించారు. ఇప్పటికే భారీగా చేరుకున్న గులాబీ శ్రేణులు, కార్యకర్తలతో ట్యాంక్‌బండ్ పరిసరాలు డబ్బుల దరువులు, జైతెలంగాణ, అమరులకు జోహార్లు నినాదాలతో దద్దరిల్లాయి. అలాగే అమరవీరుల స్మారకం సిఎం కెసిఆర్ ప్రారంభివంచిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం భారీ డ్రోన్ షో ఏర్పాటు చేసింది. 800 డ్రోన్లతో తొమ్మిదేళ్ళ తెలంగాణ ప్రగతిని వివరించేలా ఏర్పాటు చేసిన ఈ డ్రోన్ షో ఆకట్టుకుంది. అమరవీరుల స్మారకం ప్రారంభోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై కళాకారుల నృత్యాలతో సందడిగా మారింది.

మహిళలే రాజకీయ పార్టీని స్థాపించాలి, దేశాన్ని పాలించాలి

సైఫాబాద్, జూన్ 22 ప్రభాతవార్త: మాతృదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో మహిళలు పాలు ఇవ్వడమే కాదు, ఈ దేశాన్ని పాలించడానికి కదలాలి అనే నినాదంతో 'మాతృస్వామ్య పాలన-నేటి అవసరం' అనే అంశంపై గురువారం నాడిక్కడ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సుకు విజిఆర్ నారగోని, కె.బి.శ్రీధర్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ దేశంలో మహిళలు రాజకీయ పార్టీని స్థాపించాలని, స్త్రీలే పార్టీకి నాయకత్వం వహించాలి, దేశాన్ని పాలి స్తారని, పురుషులు కేవలం సహ కరించేవారిగా ఉంటారని సదస్సులో పాల్గొన్న మహిళలు తెలిపారు. మహిళలు అయితేనే సమాజంలో సమాన పంపిణి జరుగుతుందని, త్యాగం, సేవా, సమానత్వం సూత్రాలను అమలు చేస్తారని ఈ సమావేశం అభిప్రాయపడింది. ఈ సమావేశంలో లక్ష్మి, సాహిజాబేగం, ఎం.ఫాతిమా, చిత్ర, భువనేశ్వరి, నుగేరాబేగం, స్నేహ తదితరులు ప్రసంగించారు. అలాగే సి.హెచ్.బాలకృష్ణ, సలీంభాషా, కుడుపూడి మహేశ్వర్‌రావు, సి.ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న మహిళలు

రూబీస్టీవెన్‌సన్‌ను సన్మానిస్తున్న నేతలు

రూబీ స్టీవెన్‌సన్‌కు టిఎన్జీవో నేతల ఘన సన్మానం

హైదరాబాద్, జూన్ 22,ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో అంబర్‌పేట్ నియోజకవర్గంలో ముఖ్యపాత్ర పోషించిన అంబర్‌పేట్ నియోజకవర్గం టిజెఏసీ కన్వీనర్ రూబీ స్టివెన్‌సన్‌కు తెలంగాణ ఎన్జీవో నేతలు ఘనంగా సన్మానించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు వేడుకలల్లో భాగంగా హైదాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు ముజీబ్ హుసేనీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు టిఎన్‌జివో భవనంలో ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రూబీస్టీవెన్‌సన్‌ను తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ అయాచితం శ్రీధర్, టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ ప్రధాన కార్యదర్శి జగదీష్ టిఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రావణ్ తదితరులు శాలువా కప్పి జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

అలనాడే ప్రేమకు పరాకాష్ట రాంజీ సోన్దేవి నాటకం

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, జూన్ 22 ప్రభాతవార్త : స్వచ్ఛమైన ప్రేమికులు ఒకరులేనిదే మరొకరు జీవించలేరని, ఎంతటి త్యాగాలకైనా సిద్ధమైపోతారని తెలియజెప్పే ఒక జంట ప్రేమకు పరాకాష్టే రాంజీ-సోన్దేవి నాటకమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి గురువారం మీడియాకు తెలిపారు. ప్రముఖ సాంస్కృతిక, రంగస్థల సేవాసంస్థ రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో టిక్కెట్టుకొని నాటకం చూడాలన్న భావనను ప్రేక్షకులతో ప్రోదికొల్పుతూ ప్రతీనెలా ఒక నాటకం ప్రేక్షకుడికి వినోదం, నటులకి ఆనందం- అదే మాటా, మామాట నినాదంతో ముందుకు ఈ నెల 26 సోమవారం రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బ్రిడ్జ్ థియేటర్ వారి సమర్పణలో గద్దం ప్రశాంత్ రచన-నాటకీకరణ, వి.వికాస్ చైతన్య రూపకల్పన-దర్శకత్వంలో గోండు, కోలం రెండుతెగలకు చెందిన రెండుగుంపులుగల గిరిజనులు అడవిలో వాగుకు ఇరువైపుల ఉన్న గూడెంలు హద్దుగా జీవిస్తూ వారు వేటకు వెళ్లినప్పుడు గొడవలు జరగడం పెద్దలు వారించడం జరుగుతుంది. ఇంతలో ఆకాడి పండుగ రావడం... గోండు తెగకు చెందిన రాంజీ కోలాం తెగకు చెందిన సోన్దేవి ఒకరి కొకరు ప్రేమించుకోవడం, ఈ ఇరువురు అడవి పూజారి దాసరి సోమ్లానాయక్‌కు విషయం చెప్పడం.. పెళ్లి ద్వారానైనా ఇరుతెగల కుటుంబాలు కలుస్తాయన్న ఆశతో పూజారి పెద్దలకు తెలియకుండా గుడిలో పెళ్లిచేయడం ... విషయం పెద్దలకు తెలిసిపోయి జరిగిన గొడవలు... భర్తను కలిసే నాటకీయంలో సోన్దేవి స్పృహకోల్పోయినట్లు నటించడం ఆవిషయం తెలియక రాంజీ సోన్దేవి మరణించిందని భావించి కత్తితో పొడుచుకొని మరణించడం, ఆవార్త తెలిసి సోన్దేవి కూడా అదేకత్తితో పొడుచుకొని మరణించడం కథాంశంగా రాంజీ-సోన్దేవి నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు రమణాచారి పేర్కొంటూ నటీనటుల అద్భుత నటన అధిక సంఖ్యలో నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు వీక్షించి శుభాశీస్సులందించి నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

అమరవీరుల త్యాగం అజరామరం : రిజిస్ట్రార్ భట్టురమేష్

నాంపల్లి, జూన్ 22 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో అసువులుబాసిన అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని, అజరామరమన్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ వారి త్యాగఫలమే మనం అనుభవిస్తున్న తెలంగాణ రాష్ట్రమన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చివరిరోజు గురువారం ఉదయం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్ద నున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు అమరవీరుల స్మారక దినోత్సవాన్ని జరిపి రెండు నిముషాలపాటు మౌనం పాటించినివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ 1969లో సింగరేణి ఉద్యోగుల నియామకపు వివక్షతో మొదలైన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నానాటికీ అంచెలంచెలుగా పెరిగి వివిధ కోణాలలో రూపాంతరం చెంది పెద్దయెత్తున ఉద్యమానికి దారితీసిందని, విజయసాధనే లక్ష్యంగా ఉద్యమం తీవ్రరూపందాల్చి ఎంతోమంది విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకోవడం కీలకపాత్ర వహించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ఉద్యమ అమరులు చిరకాల కీర్తిని పొందారని, తెలంగాణ జాతి వారినెన్నడూ మరువదని రమేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి త్యాగాలను నెమరువేసుకుంటూ అమరవీరులకు వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటించారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న భట్టురమేష్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

ప్రజలకు ఏమి చేశారని దశాబ్ది ఉత్సవాలు... పరమేశ్వర్ రెడ్డి

నాచారం, జూన్ 22 ప్రభాతవార్త: ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేశారని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారని బీ..బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దశాబ్ది దగా పేరుతో ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో సీఎం దిష్టి బొమ్మదగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల పేరుతో ప్రజాధనం, అధికారుల సమయాన్ని వృదా చేయడమే అన్నారు. స్వరాష్ట్రంలో ఏ కాంక్షలు నెరవేరలేదన్నారు. సీఎం అబద్దాలతోనే కాలం వెల్లదీస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్‌ను ఇంటికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తౌఫిక్, పసుల ప్రభాకర్ రెడ్డి, కంది ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, బోరం పేట కృష్ణ ముదిరాజ్, గిరిబాబు, రఘుపతి రెడ్డి, మురళి ముదిరాజ్, మోహన్ రెడ్డి, లూకాస్, మక్తాల శేఖర్ గౌడ్, రామకృష్ణ, అమరేశ్వరి, ప్రకాష్ రెడిడ, లక్ష్మణ్, కొంపలి బాల్‌రాజ్, కాలేరు జై నవీన్, మదర్ వల్లి,బొక్క సురేష్‌తో పటు పలువురు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్‌లో శిశువు మృతదేహం

యుసుఫ్‌గూడ,జూన్ 22 ప్రభాతవార్త : నగరంలోని బోరబండలో దారుణం చోటు చేసుకుంది. బోరబండ లోని కుంట(గుడిసె) వద్ద ఓ ప్లాస్టిక్ కవర్‌లో నవజాత శిశువు మృత దేహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డుపై వదిలివెళ్లారు. దీన్ని గమ నించిన స్థానికులు ప్లాస్టిక్ కవర్‌ను తెరిచి చూడగా అందులో నవజాత శిశువు అర్ధ భాగం మాత్రమే కనిపించింది. దీంతో స్థానికులు పోలీసు లకు సమాచారం అందించారు.వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు శిశువు మృతదేహాన్ని స్వాధీనం చేసున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణానికి సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కెసిఆర్ అవినీతి పాలనపై ప్రజలను చైతన్యపరుస్తాం

బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపి డాక్టర్ లక్ష్మణ్.. ప్రారంభమైన ఇంటింటికి బిజెపి కార్యక్రమం

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అవినీతి, అక్రమాలు, కుటుంబ పాలనపై ప్రజలను చైతన్యపరుస్తామని బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డుసభ్యుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ నగరంలో గాంధీనగర్ డివిజన్‌లోని స్వామి వివేకానందనగర్ బస్తీలో స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయ కుమార్, బిజెపి నగరనాయకుడు ఎ.వినయకుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నాసాయిచంద్‌తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ఆచరణ సాధ్యంకాని హామీలు గుప్పిస్తూ, తిరిగి ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలనేదురాశతో కుట్రలు పన్నుతోందన్నారు. తమ మాటలగారడితో ప్రజలకు మాయమాటలు చెప్పి ప్రజలను తిరిగి మరోసారి మోసం చేసి కుట్రలు, కుతంత్రాలకు తెరతీసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని విమర్శించారు. బిజెపి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కెసిఆర్ ప్రజలను తిరిగి ఏ విధంగా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న వైనాన్ని వివరించాలన్నారు. 9ఏండ్ల మోదీ పాలన స్వర్ణయుగమని, 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్' పేరుతో చేపట్టిన కార్యక్రమాలు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, దేశవ్యాప్తంగా 11.50కోట్ల గృహాకు స్వచ్ఛమైన మంచినీరు అందించడం, 100 శాతం గృహాలకు విద్యుత్తు సౌకర్యం అందించడం జరిగిందని, ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన ద్వారా 3కోట్ల మంది పేదకుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించడం జరిగిందన్నారు. దేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్‌లో దాడులు తగ్గాయని, డిజిటల్ లావాదేవీలలో ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా దేశంగా ఏర్పడిందని, ప్రధానమంత్రి ముద్రయోజన ద్వారా 27.6కోట్ల మంది మహిళా లబ్దిదారులకు రుణాలు అందించామని, లక్షస్టార్టప్‌లు ఏర్పాటయ్యాయని, 1.37కోట్ల మంది యువతకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దేశంలో సాంస్కృతిక వారసత్వంలో భాగంగా అయోధ్య రామజన్మభూమిలో భవ్య రామ మందిరాన్ని నిర్మించడం జరిగిందని, కాశీవిశ్వనాథ్, ఉజ్జయినీ మహాకాల్ ఆలయంలో గ్రాండ్ కారిడార్ నిర్మించడం జరిగిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మధ్యవర్తుల ప్రమేయం అధికంగా ఉండేదని, రుణాలు సామాన్యులకు అందే అవకాశం లేకుండాపోయిందన్నారు. మోదీ అధికారం చేపట్టాకా రుణాలు లబ్దిదారులకు నేరుగా చేరుతున్నాయని, 9 సంవత్సరాల మోదీ పాలన వల్ల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని, ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు. కార్యక్రమంలో డివిజన్ నేతలు శ్రీకాంత్, దామోదర్, సత్తిరెడ్డి, ముత్యాలు, విష్ణు, ప్రసాద్, నర్సింహా, భరత్, దోనేటి సత్యం, ఆనంద్‌రావు, ప్రకాశ్ యాదవ్, యాదగిరి, తులసీ, సంతోష్, ప్రశాంత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మణ్, చిత్రంలో కార్పొరేటర్ పావనీ వినయకుమార్

నిబంధనలకు విరుద్ధంగా చిన్న ఎద్దులను

తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

తార్నాక, జూన్ 22 ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా లేగదూడలు (ఎద్దులు)లను స్లాటర్‌కు తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి లేగదూడలను రక్షించిన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరగింది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనకు సంభందించిన ఇన్స్ పెక్టర్ కె. మధులత కథనం ప్రకారం... బక్రీద్ సందర్భంగా ఘట్‌కేసర్ నుంచి 7 లేగ దూడలను కొనుగోలు చేసి డీసీఎంలో మల్కాజిగిరి మిర్జాల్ గూడకు తర లిస్తుండగా మిర్జాల్‌గూడ చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. దీంతో అక్రమంగా తరలిస్తున్న మల్కాజిగిరి, బీజేఆర్‌నగర్‌కు చెందిన అష్టల్(28), వహీద్(65), షేక్ గులాబ్(35), సాదుల్లా హుస్సేన్(38),అబ్దుల్ లతీఫ్ తదితరులు ఈనెల 20న ఘట్కేసర్‌లోని కొండమడుగు నుంచి నిభందనలకు విరుద్ధంగా అక్రమంగా 5సంవత్సరాలనుంచి 7 సంవత్సరాల వయసుగల 7 లేగదూడలను డీసీఎంలో ఈ నెల 20న నగరానికి తరలిస్తున్నారు. వీరు మిర్జాల్‌గూడ చౌరస్తాకు చేరుకొనగానే చెక్‌పోస్టు వద్దగల పోలీసులు వీరి వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో లేగదూడలు ఉండటాన్ని చూసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరల

సిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బకాయిలు విడుదలయ్యేలా చూడాలి : దేవుడు

కంటోన్మెంట్,జూన్ 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 700 కోట్లు విడుదలయ్యేలా చూడాలని కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్(దేవుడు), గురువారం బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన బకాయిలు సకాలంలో విడుదల చేయకపోవడంతో బోర్డు ప్రాంతాలు అన్నిరంగాలో ్ల వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి, సహాయ సహకారాలతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిధులు విడుదలయ్యే విధంగా చేస్తామన్నారు.

నేడు అంతర్జాతీయ ఒలింపిక్ డే : మధుకర్ నాయక్

కంటోన్మెంట్,జూన్ 22 ప్రభాతవార్త: అంతర్జాతీయ ఒలింపిక్ డేను పురస్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు స్పోర్ట్స్ ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్ జింఖానా మైదానం నుంచి ఎల్బీస్టేడియం వరకు నిర్వహించనున్న ఒలింపిక్ డేరన్‌లో ప్రతి క్రీడాకారుడు పాల్గొనాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ ్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. ఒలింపిక్ డే రన్‌లో సిఈఓ మధుకర్ నాయక్ హాజరు కావాలని స్పోర్ ్ట్స అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రభుకుమార్ గౌడ్, విజయలక్ష్మి,సునీల్, చౌహాన్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ ఽసందర్భంగా ఒలింపిక్‌రన్ టీషర్ట్‌లను సిఈఓ మధుకర్ నాయక్ ఆవిష్కరించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్

మొక్కలు నాటుతున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, జూన్ 22 ప్రభాతవార్త : మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా కార్పొరేషన్ కార్యాలయంవద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఏం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి పెద్దపీఠవేసి,ఎనిమిదేళ్లుగా కోట్లాది మొక్కలు నాటించారని అన్నారు. దీంతో అడవుల శాతం పెరిగిందని, ఫలితంగా సకాలంలో వర్షాలు కురిసి, చెరువులు నిండి, పుష్కలంగా పంటలు పండుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, పద్మావతి పాపయ్యయాదవ్, నిఖిల సంగారెడ్డి, ప్రశాంత్ నాయక్, అస్లాం, రాము, మాలతి నాగరాజు, ఆసియా ఖాజా, పుష్పమ్మ శ్రీనివాస్, శ్రీలతగౌడ్, సాగర్‌గౌడ్, అనిత వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు ఖుర్షీద్, రజాక్, మలాకి రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ కౌన్సిలర్ ఉత్తమ సేవా పత్రం అందజేత



కౌన్సిలర్ అమరేందర్ రెడ్డికి ఉత్తమ సేవా పత్రంను అందజేస్తున్న చైర్‌పర్సన్ రేఖ

నార్సింగి, జూన్ 22 ప్రభాతవార్త : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డికి ఉత్తమ సేవా అవార్డుదక్కింది. గురువారం చైర్‌పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, కమిషనర్ సత్యప్రసాద్ ఈ అవార్డును అమరేందర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు పరిష్కరిస్తున్నందున అమరేందర్‌రెడ్డికి ఉత్తమ సేవా పత్రం వరించిందన్నారు. అనంతరం అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సేవాపురస్కారం నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. తోటి కౌన్సిలర్లు అమరేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

హిమాయత్‌నగర్‌లో మహాజన సంపర్క్ అభియాన్

కర పత్రాలను పంపిణి చేస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త: బిజెపి దేశవ్యాప్తంగా నేటి నుంచి చేపట్టిన 'మహాజన సంపర్క్ అభియాన్' కార్యక్రమం గురువారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని విఠల్‌వాడిలోని బూత్ నెంబర్లు 8,9లలో విజయవంతంగా కొనసాగింది. డివిజన్ కార్పొరేటర్ జి.మహలక్ష్మీరామన్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రధాని చేపట్టిన అభివృద్ధి పనులు, సాధించిన విజయాలు, రాష్ట్రానికి కేటాయించిన నిధుల వివరాలతో ముద్రించిన కరపత్రాలు పంపిణి చేసి వివరించారు. అలాగే ప్రతి ఇంటికి స్టిక్కర్‌ను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా మహాలక్ష్మీ రామన్‌గౌడ్ మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెలాఖరు వరకు డివిజన్‌లోని అన్ని బూత్‌లలో ప్రధాని చేపట్టిన అభివృద్ధి పనులపై విస్తృతంగా ప్రచారం చేస్తామని, దేశానికి నరేంద్రమోదీ లాంటి బలమైన నాయకుడు ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్, నాయకులు నర్సింగ్. రాజు, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు

ఆఫ్జల్‌గంజ్, జూన్ 22 ప్రభాతవార్త:

జాంబాగ్ డివిజన్‌లో చార్‌కందిల్, నమాజ్‌గ్రౌండ్, బడాగ్రౌండ్ చోటగ్రౌండ్, ఆగాపురా తదితర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్ అడిగి తెలుసుకున్నారు. గోషామహల్ నియోజకవర్గంలో కొన్ని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేయించిన ఘనత దక్కుతుందన్నారు.తాను ఓడిపోయినప్పటి ప్రజల సమస్యల పరిష్కారానికి పని చేస్తున్నాని తెలిపారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఇ వేణుగోపాల్, హిందీనగర్ జలమండలి మేనేజర్ శేఖర్, జాంబాగ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.నందుకుమార్, మైనారీ ట అధ్యక్షులు అహ్మద్, విజయ్‌ముదిరాజ్, మహమ్మద్ నిజాముద్దీన్, సల్మాన్, సయ ్యద్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం

సంజీవరెడ్డి నగర్, జూన్ 22, ప్రభాతవార్త

బల్కంపేటలోని ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణం, ఎదుర్కోళ్ళు, రథోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవం విజయవంతంగా నిర్వహించటానికి సహకారం అందించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు దేవస్థానం తరపున చైర్మన్,ధర్మకర్తల మండలి సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్,కార్యనిర్వహణాధికారి శిరంశెట్టి అన్నపూర్ణ మాట్లాడుతూ అమ్మవారి ఎదుర్కోలు, కళ్యాణం, రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన డిప్యూటీ పోలీస్ కమిషనర్ డి.కె.రాహుల్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.జ్ఞానేందర్‌రెడ్డి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.సురేష్‌వాంగే, ఇతర పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవాదాయ శాఖ, డిప్యుటేషన్‌పై వచ్చి విధులు నిర్వహించిన సిబ్బందికి, పారిశుధ్య నిర్వహణలో సహకరించిన జిహెచ్ఎంసిసిబ్బందికి, వాటర్‌వర్క్స్, విద్యుత్ శాఖకు, బారికేడ్లు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి. శాఖ సిబ్బందికి, మెడికల్ అండ్ హెల్త్, హార్టికల్చర్, సాంస్కృతిక శాఖ, అగ్నిమాపక శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖ, వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణ వేడుకలకు హాజరైన 12 లక్షల మంది భక్తులకు, రథోత్సవం సదర్భంగా పురవీధులలో వేచి వున్న దాదాపు లక్ష మంది భక్తులకు, ఆలయ సిబ్బందికి, పోలీసు అధికారులు, సిబ్బందికి సహకరించిన స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రస్తుత, మాజీ కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సిఎం కెసిఆర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, అర్చకులకు ధన్యవాదాలు తెలిపారు.



బల్కంపేట అమ్మవారు



అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి తదితరులు

అమరుల త్యాగాలు మరువలేనివి : ఎమ్మెల్యే

నాచారం, జూన్ 22 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్‌లో అమరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమర వీరుల స్థూపాన్ని ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి హాజరై కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో అమరులైన కుటుంబాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాచారం నుంచి అమరవీరుల స్థూపం వరకు ప్రత్యేకంగా మహిళలతో నిర్వహించిన బైక్ ర్యాలీని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపం ప్రారంభోత్సవానికి తరలిన నేతలు

అమర వీరుల స్థూపం ప్రారంభోత్సవానికి బయలుదేరిన నేతలు

గోషామహల్, జూన్ 22 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ట్యాంకుబండ్ రహదారిపై ఏర్పాటు చేసిన అమరవీరుల స్మారకం ప్రారంభత్సవానికి గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్) ఆధ్వర్యంలో పెద్దఎత్తున్న బైక్‌ర్యాలీ నిర్వహించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ గోషామహల్, మంగళ్ హాట్, జాంబాగ్, బేగంబజార్, గన్‌ఫౌండ్రి డివిజన్‌లల్లో నిర్వహించారు. అక్కడి నుంచి ట్యాంకుబండ్ వద్ద నిర్మించిన అమర స్మారక జ్యోతి వరకు కొన సాగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్‌కుమార్, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, ముత్యాల గోవింద్‌రాజు, చారి,ఎం.శ్రీనివాస్‌గౌడ్, శైలేందర్ కురుమ వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఎన్‌జివో ఉద్యోగుల ధూంధాం

ముజీబ్ హుస్సేనీ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

గన్‌ఫౌండ్రి, జూన్ 22 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ జిల్లా టిఎన్‌జిఓ అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల ధూంధాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాయల చైర్మన్ అయాచితం శ్రీధర్, బిఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ దాసోజ్ శ్రావణ్, టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్‌రెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల కార్యదర్శి ఖాదర్ బిన్ హసన్, జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యానిర్వాహక అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, కోశాధికారి బాల్‌రాజ్, కె.శ్రీనివాస్, నరేష్‌కుమార్, ఖాలీద్‌అహ్మద్, సుజాత, గీతాసింగ్, శ్రీధర్‌నాయుడు, ముఖీమ్‌ఖురేషీ పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యోగుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 25మందిని ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులను సన్మానించారు. హైదరాబాద్ జిల్లాలోని 58 యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులకు మెమెంటోలను అందచేశారు.ఈకార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు' సందర్భంగా ప్రత్యేక కవిసమ్మేళనం

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో 'నెలనెలా తెలుగు వెన్నెల' 175వ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న 'తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు' సందర్భంగా ప్రత్యేక కవిసమ్మేళనం నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ మేనేజింగ్ ట్రస్టీ, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు వివరించారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో 25న ఉంటుందని, 'తెలంగాణ సంస్కృతి' అంశంపై ఈ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని, తెలంగాణ చరిత్ర, సాహిత్యం, జానపదం. కళలు, పండుగలు, వేషభూషణాలు, జాతరలు, ఆచారాలు, సంప్రదాయాలు, జీవనశైలి అంశాల ఆధారంగా ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు. 30 మంది కవులు, కవయిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వివరించారు.

అమరవీరులకు నివాళులర్పిస్తున్న తెలంగాణ న్యాయవాదులు

అమరుల స్మారక చిహ్నం నిర్మించడం అభినందనీయం

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

ధర్నాచౌక్, జూన్ 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం కోసం అమరులు చేసిన త్యాగాలు మరువలేనివని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ అమరుల స్మారకం ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ న్యాయవాదులు తెలంగాణ అమర వీరులకు నివాళులర్పించి, వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియచేసేందుకు, చరిత్రలో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అమరుల స్మారకం నిర్మాణం చేయటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ మెంబర్ ఏ.అనంతసేన్ రెడ్డి, జి.రామారావు, సీనియర్ న్యాయవాది ఎం.రఘునందన్‌రెడ్డి, ఎల్.హరీష్, జే.భాస్కర్, జి.సుధాకర్‌రెడ్డి, సదానందం, విప్లవ్, రమేష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం

యూసుఫ్‌గూడ, జూన్ 22, ప్రభాతవార్త : తెలంగాణ సాధించుకునేందుకు ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను ఎన్నటికీ మరువలేమని నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్ అన్నారు. గురువారం వివేకానంద్‌నగర్ కాలనీ వార్డు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ఉద్యమం టైమ్‌లో అహర్నిశలు ఉద్యమంలో పాలుపంచుకున్న ఉద్యమకారులను డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గౌసుద్దీన్ పాల్గొని ఉద్యమ కారులను నాయకులు, కార్యకర్తలను, పాత్రికేయులను శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. అనంతరం తెలంగాణ అమరుల స్థూపం ప్రారంభోత్సవానికి బైక్ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు లింగాల అయ్యలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి తురుపతి, జ్ఞానేశ్వర్, యోగిరాజు స్వామి, బ్రహ్మ, శాంసుందర్‌రెడ్డి, మల్లేష్, డివిజన్ యువజన విభాగ అధ్యక్షుడు దేవిరెడ్డి మస్తాన్‌రెడ్డి, నాగులసత్యం, టీఆర్ఎస్ రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, వంజరి వెంకటేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల కీర్తి అజరామరం : కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సంజీవరెడ్డి నగర్, జూన్ 22, ప్రభాతవార్త : రాష్ట్రసాధన ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల కీర్తి అజరామరంగా నిలిచిపోతుందని కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి సాధించిన ఉద్యమకారులను గుర్తించి వాళ్ళకు మంత్రి తలసాని ఆదేశాల మేరకు సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి కార్యాలయంలో కార్పొరేటర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఘనత ఉద్యమకారులదని వాళ్ళని సన్మానించుకోవడం గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పుట్టాల శేఖర్, ఉద్యమకారులు సరఫ్ సంతోష్, భద్రయ్య, రమేష్, సత్య ప్రభుగౌడ్, దాస్ సర్దార్ సురేందర్‌సింగ్, నారాయణ రాజు, మోహన్‌బాబు, కృష్ణ, బాలు, భిక్షపతి, పద్మ, పావని పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించడానికే దశాబ్ది ఉత్సవాలు

కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగేందర్‌రాజ్

సంజీవరెడ్డి నగర్, మే 22, ప్రభాతవార్త :

వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని వారికి తెలిసే ప్రజలను తప్పుదోవ పట్టించడానికి దశాబ్ది ఉత్సవాల ముసుగులో ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.నాగేందర్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం టిపిసిసి పిలుపు మేరకు నాగేందర్‌రాజ్ ఆధ్వర్యంలో దగా దశాబ్దికి రావణవధ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ, ప్రజాధనాన్ని వృద్ధా చేస్తూ, పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ రాజీవ్‌గాంధీ క్విజ్ కాంపిటేషన్ ఇంచార్జీ కాల్వ సుజాత, చిరంజీవి, చంద్రశేఖర్, సురేష్, ఆశీష్, శివసింగ్, జయంత్, మహేష్‌వాజిద్, ఇలాప, రజిని, మనిమల, మనీషా, సునీత, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



అమర వీరులకు నివాళులర్పిస్తున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కెసిఆర్ ఉద్యమంతోనే తెలంగాణ ఏర్పడింది : గజ్జెల నాగేశ్

కంటోన్మెంట్, జూన్ 22 ప్రభాతవార్త : సిఎం కేసిఆర్ నాయకత్వంలో విద్యార్థులు, నాయకుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు.దశాబ్ది ముగింపు ఉత్ ్సవాలను పురస్కరించుకొని గురువారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద అమరవీరుల స్థూపం ఎదుట తెలంగాణ అమరవీరులకు నివాళుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.అమరుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు నర్సింహ్మ ముదిరాజ్,రావుల సతీష్, జంగిడి రాజు, ఆశోక్, శివకుమార్, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగం మరువలేనివి : తలసాని సాయికిరణ్

మారేడ్‌పల్లి నుంచి బైక్ ర్యాలీని ప్రారంభించిన తలసాని సాయికిరణ్

అడ్డగుట్ట, జూన్ 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు ప్రతి ఒక్కరూ నివాళులర్పించాలని బిఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ పిలుపునిచ్చారు. దశాబ్ధిఉత్సవాల ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం తలసాని సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ నుంచి ప్రారంభమై సెయింట్ జాన్స్ రోడ్డు, ఈశ్వరీబాయి విగ్రహం, సికింద్రాబాద్ సైఎం సీఏ, క్లాక్‌టవర్, ప్యాట్నీ, ఆర్‌సీ రోడ్డు మీదుగా బారీ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది యువకులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సంతోష్‌యాదవ్ తదితరులు

అడ్డగుట్ట, జూన్ 22 ప్రభాతవార్త:దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం మారేడ్‌పల్లి సుబ్రమణ్య స్వామి దేవాలయం చైర్మన్ సి.సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీని నిర్వహించారు. వందలాది మంది బిఆర్ఎస్ యువకులు పాల్గొని ఊరేగింపుతో ట్యాంక్ బండ్‌కు తరలివెళ్లారు.

ఉద్యమంతోనే తెలంగాణ ఏర్పడింది : లింగాని ప్రసన్న

బైక్‌ర్యాలీని ప్రారంభించిన కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట,జూన్ 22 ప్రభాతవార్త: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ముగింపు వేడుకలను పురస్కరించుకొని గురువారం అడ్డగుట్టలో నిర్వహించిన బైక్ ర్యాలీని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ సిఎం కేసిఆర్ చేపట్టిన ఉద్యమంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. బైక్ ర్యాలీలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు పెండెం మనోహర్, వైస్సత్తయ్యగౌడ్, పి.శ్రీనివాస్‌గౌడ్, పొన్నాల రాజు, అమర్, కొండయ్య, పరశరాములు, ఎండి.ఇస్మయిల్,శంకర్, గౌస్, మహ్మద్, అయోధ్య పాల్గొన్నారు.

అమర వీరులకు ఘన నివాళులు

మౌనం పాటిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

నార్సింగి, జూన్ 22 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీలో గురువారం తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం పాటించారు. అనంతరం చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో మనమంతా వివిధ పదవులను అనుభవిస్తున్నామన్నారు. అందరూ అమరుల ఆశయ సాధన కోసం నడుం బిగించాల్సిన అవసరం ఉందని నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఫల్గుణ్ కుమార్, మేనేజర్ బిఎన్‌కె.రమేష్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, ఇతర అధురుల బృందం పాల్గొన్నారు.

తమ అభ్యర్థనతోనే నిధులు మంజూరయ్యాయి : నళిని కిరణ్

కంటోన్మెంట్, జూన్ 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు 4వ వార్డులోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిధులు ముంజూరు చేయాలని సిఈఓకు అభ్యర్థనచేయడంతోనే నిధులు మంజూరయ్యాయని బోర్డు మాజీ సభ్యురాలు పసస నళినికిరణ్ తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ 4వ వార్డులోని శివా అరుణ్‌కాలనీలో రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించానని చెప్పుకోవడం,శిలాఫలకాన

అమ్మవారికి వట్టువస్త్రాలు తీసుకువెళుతున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

గోల్కొండ జగదాంబకు బంగారు బోనం

చాంద్రాయణగుట్ట, జూన్ 22ప్రభాతవార్త : ఆషాడమాస బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకొని సప్త మాతృకలకు సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగంగా గురువారం భాగ్యనగర్ శ్రీ మహంకాళి బోనాల జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజ్ ఆధ్వర్యంలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి మొదటి బోనం, పట్టువస్త్రాలు, ఓడి బియ్యం సమర్పించారు. గౌలిపురా శ్రీ మాతేశ్వరీ భరతమాత ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జోగిని నిషాక్రాంతి బంగారు బోనం నెత్తిన పెట్టుకొని డప్పుదరువులతో ఊరేగింపుగా వెళ్ళి నైవేద్యం సమర్పించారు. గోల్కొండ జగదాంబ ఆలయం వద్ద మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ మహమూద్ అలీ బోనానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఊరేగింపు కమిటీ ప్రతినిధులు గాజుల అంజయ్య, మధుసూదన్ యాదవ్, రాకేష్ తివారి, కె.ఎస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అక్కన్న మాదన్న మహంకాళి ఆధ్వర్యంలో...

హరిబౌలి శ్రీఅక్కన్న మాదన్న మహంకాళి ఆలయం 75వ బోనాల వజ్రోత్సవాల సందర్భంగా గురువారం అక్కన్న మాదన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గోల్కొండ జగదాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాందేవ్ అగర్వాల్, రాజారత్నం, ఆవుల భరత్ ప్రకాష్, ఏ.సతీష్ కుమార్, ప్రభాకర్, క్రాంతి కుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతలేని కులాలను ఓబిసి జాబితాలో చేర్చొద్దు

బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా 80కులాలను ఓబిసి జాబితాలో చేర్చాలన్న నిర్ణయాన్ని జాతీయ కమిషన్ వెనక్కి తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమసంఘం ఉపాధ్యక్షులు గుజ్జసత్యం డిమాండ్ చేశారు. దేశంలోని బిసిలకు జాతీయ బిసి కమిషన్ తీరు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. గురువారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర జాబితాలో ఉండి,కేంద్ర జాబితాలో లేని కులాలను కలిపితే ఎవరికీ,ఎలాంటి అభ్యంతరం లేదని,కానీ అర్హత లేని కులాలను ఓబిసి జాబితాల్లో కలపడం సమంజసం కాదని పేర్కొన్నారు. అదే జరిగితే బిసిల ఆగ్రహానికి బిజెపి ప్రభుత్వం గురికావస్తుందని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా బిసిలకు ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదని 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఓబిసిలకు కేవలం 2వేల కోట్లే కేటాయించడం బిసిలపై కేంద్రానికి ఉన్న చిన్నచూపుకు నిరద్శనమని మండిపడ్డారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే కులగణన చేపట్టాలని గుజ్జసత్యం డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, జూన్ 22 ప్రభాతవార్త: అమరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజున కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చిత్తారమ్మ ఫంక్షన్‌హాల్లో గురువారం ఏర్పాటు చేసిన అమరుల సంస్మరణ సభకు ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గం పరిధిలో అమరులైన సంజీవరావు, జాఫర్ ఖాన్, నవీన్, సురేష్‌చంద్ర, గొర్ల మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంజీవరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

అమర వీరులను స్మరించుకున్న మున్సిపల్ చైర్మన్

అమరవీరులకు నివాళులర్పిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్

కొంపల్లి, జూన్ 22 ప్రభాతవార్త: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం కొంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ సమావేశంలో అమర వీరుల త్యాగాలకు ప్రతీకగా ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రత్నావత్ గంగయ్య నాయక్, కమిషనర్ శ్రీహరి, మేనేజర్ శ్రీనివాస్‌గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దశాబ్ది ఉత్సవాలు: కొలన్ హన్మంతరెడ్డి

నిజాంపేట్, జూన్ 22 ప్రభాతవార్త: తెలంగాణలో ఓటమి భయంతోనే సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి ఎద్దేవా చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా గురువారం కొలన్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో సీఎ ం కేసీఆర్ పది తలల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని, సీఎం కేసీఆర్‌కు హమీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చడం చేతకాదని మండిపడ్డారు. త్వరలోనే ఎన్నికలు రాబోతున్నాయని, అందుకనే ఓటమి భయంతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు జరుపుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకు వస్తారని, తప్పుడు హమీలతో తెలంగాణ ప్రజలను మోసం చేయడం ఆయన నైజమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేస్తున్న కొలన్ హన్మంతరెడ్డి

తెలంగాణ సాధనలో అమరవీరుల పాత్ర కీలకమైంది

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:

తెలంగాణ సాధనలో అమరవీరుల పాత్ర కీలకమైందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన ద్విచక్రవాహన ర్యాలీ, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని సత్కరించుకునే కార్యక్రమం రామ్‌నగర్ చౌరస్తాలో జరిగింది.ముందుగా అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించిన అనంతరం బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో పాటు వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇంటింటటికి గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ రుణాలు తదితర పథకాల్లో అమర వీరుల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. గత 22 రోజులుగా ప్రజల్లో అవతరణ దశాబ్ది ఉత్సవాలపై అవగాహన కల్పించామని, స్వతంత్ర ఉద్యమంలో మహాత్మగాంధీ తరహాలో

మాట్లాడుతున్న ముఠాగోపాల్

సిఎం కెసిఆర్ పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌నగర్, గాంధీనగర్, కవాడీగూడ, అడిక్‌మెట్, బోలక్‌పూర్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజెస్, ఎం.రాకేశ్‌కుమార్, వల్లాల శ్యామ్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, వై. శ్రీనివాస్, నర్సింగ్‌ప్రసాద్, మాజీ కార్పొరేటర్ ముఠానరేశ్, సీనియర్‌నేతలు ముదిగొండ మురళీ, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠానరేశ్, గజ్జల సూర్యనారాయణ, శివామూదిరాజ్, వెల్లంకి ఇంద్రసేనారెడ్డి, గోకా నవీన్, అస్లాం, ఖదీర్, ముచ్చకుర్తి పద్మ., సోమసుందర్, తుడుం రాజేందర్, తుడుం లక్ష్మి, జీవై.గిరి, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, రవిశంకర్‌గుప్త,పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, మన్నెదామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కెసిఆర్ సభ జరిగే అమరజ్యోతి ప్రారంభోత్సవ సభకు బయలుదేరివెళ్లారు.

బిఆర్ఎస్ హయాంలో పాతబస్తీ అభివృద్ధి : పుస్తె శ్రీ కాంత్

చార్మినార్,జూన్ 22 ప్రభాతవార్త : పాతబస్తీ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని రంగాలలోను ఎంతగానో అభివృద్ధి సాధించిందని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి పుస్తె శ్రీకాంత్ అన్నారు. చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం పురానాపూల్ నుంచి బిఆర్ఎస్ నాయకులు గురువారం సాయ ంత్రం అమర వీరుల స్మారక స్థూపం ప్రారంభోత్సవం కార్యక్రమానికి వాహనాలతో ర్యాలీగా బయలు దేరి వెళ్లారు.ఈ సందర్భంగా శ్రీ కాంత్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ తప్పకుండ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పాతనగరంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పి.లక్ష్మణ్,మహ్మద్ ఇలియాస్ ఖురేషి,గోపీగౌడ్,విష్ణుగౌడ్,అమిత్ కుమార్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బిసిలకు బిచ్చం కాదు రాజ్యాధికారం కావాలి

బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్

హైదరాబాద్, జూన్ 22,ప్రభాతవార్త: బిసిలకు లక్షరుణం ప్రకటించడం, అందులో 14కులాలకు మాత్రమే కేటాయించడం బిసిలకు బిచ్చం వేసినట్లు ఉందని జనాభాలో 50శాతం ఉన్న బిసిలకు మొత్తం 96కులాలల్లో సంచార జాతులకు మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్‌కుమార్ అన్నారు. ఈమేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిసిసంక్షేమశాఖ మంత్రి ప్రతినెలా దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పగా ..అధికారులేమో అప్లికేషన్ సైట్ మూసేసారని మండిపడ్డారు. రైతుబంధు, దళితబంధులకు లేని కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కేవలం బిసిలకోసం ఎందుకని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో కూడా బిసిలకు ప్రకటించి పథకాలు నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బిసిల ద్వారా వస్తున్న టాక్స్‌లతో నడుస్తుందని అందులో 25శాతం నిధుల కేటాయించినా బిసికులాలు బాగుపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి బంధు పథకం పెట్టి ప్రతి కుటుంబానికి 10లక్షలు అందించాలని అప్పటివరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి టి.నందగోపాల్, బిసి యువజన సంఘం నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ : రత్నరాజు

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రత్నరాజు,శ్రీలేఖ తదితరులు

హైదరాబాద్,జూన్ 22,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ అని తాను నమ్ముతానని ఆర్ఆర్ట్రస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రత్నరాజు అన్నారు. ఈమేరకు గురువారం నీలోఫర్ ఆసుపత్రి వద్ద ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా అన్నదాన శిబిరాన్ని ప్రముఖ సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా రత్నరాజు మాట్లాడుతూ ఎదుటివారికి సహాయపడటానికి మించిన ఆనందం మరొకటి లేదని తాను నమ్ముతానన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు గానీ, వివాహ దినోత్సవాల్లో గానీ హంగు ఆర్భాటాలకు పోకుండా పేదలకు అన్నదానం చేయాలన్నారు. గాయనీ శ్రీలేఖ మాట్లాడుతూ రత్నరాజు మలేషియా,దుబాయ్ ,ఇండోనేషియాలల్లో వ్యాపారవేత్తగా తనకంటూ ముద్ర వేసుకున్నారని.. ఈమెగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశ్ర అధ్యక్షులు హబీబ్‌అలీ, కో ఫౌండర్ లాజరస్, వీరుమామ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పైడి లక్ష్మయ్య, డాక్టర్ పిఎల్.సంజీవరెడ్డి స్మారక పురస్కారాల ప్రదానం

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:

రసమయి సంస్థ, డాక్టర్ పైడి లక్ష్మయ్య ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ పైడి లక్ష్మయ్య, డాక్టర్ పిఎల్.సంజీవరెడ్డి స్మారక పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 24న నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె.రాము వివరించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు పూర్వ గవర్నర్ పిఎస్.రామ్మోహన్‌రావు హాజరై ఈ పురస్కారాలను దూరదర్శన్ విశ్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ అనంత పద్మనాభరావు, కళారత్న, ప్రముఖ కవి డాక్టర్ బిక్కికృష్ణ, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, స్వర్ణభారతి ట్రస్ట్ అధినేత్రి దీపా వెంకట్‌లకు అందించబోతున్నట్లు వివరించారు. సభను ఎపి శాసనమండలి సభ్యుడు పయ్యావుల కేశవ్ ప్రారంభిస్తారని, కార్యక్రమంలో ఆదాయపు పన్ను శాఖ పూర్వ చీఫ్ కమిషనర్ ఎం.నరసింహప్ప, ఎయిర్‌పోర్టు అథారిటి జనరల్ మేనేజర్ (సిఎన్ఎస్) తదితరులు పాల్గొంటారని, కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా ఎపి కళారత్న అవార్డుగ్రహీత ఎంకెఆర్.ఆశాలత వ్యవహరిస్తారని అన్నారు. సలాడి మృణాళిని శిష్యబృందంచే 'భాగీరథీ విలాసం' నృత్యరూపకం ఉంటుందని తెలిపారు.

హైబ్రీడ్ ఏవియేషన్ ట్రైనింగ్‌పై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంఎస్ఎల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరి స్వరూప

అమవీరులస్థూపానికి నివాళులర్పిస్తున్న సుధాకర్‌రెడ్డి, రమేష్, జగన్

అమవీరుల స్థూపానికి నివాళులర్పించిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 22,ప్రభాతవార్త: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి బిఆర్ఎస్ అంబర్‌పేట్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అనుచరులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అమరవీరుల స్థూపం ప్రారంభోత్సవానికి తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులిజగన్, యువ నాయకులు నగేష్‌గౌడ్, మహిళా సీనియర్ నాయకులు సులోచనా రెడ్డి, రాష్ట్ర నాయకులు దేవిరెడ్డి విజితారెడ్డి, ఉద్యమనాయకులు జీవన్‌గౌడ్, మాధశరెడ్డి, బివి రమణ, కోట్ల రాము, జనార్థన్, చందర్‌చారి, జెడి,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళులు

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సిఎం కెసిఆర్ ఇచ్చిన పిలుపుమేరకు అమరవీరులనుస్మరించుకునే కార్యక్రమం గురువారం రామ్‌నగర్ అమరవీరుల స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించడంతో ఆ ప్రాంతమంతా తెలంగాణ నినాదాలతో దద్దరిల్లింది. ద్విచక్రవాహనాల ర్యాలీ రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్ నుంచి అడిక్‌మెట్, ముషీరాబాద్, బోలక్‌పూర్, గాంధీనగర్, రామ్‌నగర్, కవాడీగూడ డివిజన్‌ల మీదుగా సాగింది. అనంతరం లోయర్‌ట్యాంక్‌బండ్ వద్ద జరిగే ప్రారంభోత్సవం స్థలానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు రేషం మల్లేష్, నేతా శ్రీనివాస్, కల్వగోపి, చిట్టి శ్యామ్‌సుందర్, ఎన్ఆర్ఐ సిహెచ్.ప్రవర్ధన్‌రెడ్డి, సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, కార్తీక్ యాదవ్, సిద్దిక్, రమేశ్, సత్యనారాయణ, వెంకటేశ్, శివ, మధు, కాక, నవీన్‌నాయక్, కుమార్‌నాయక్, విశాల్, నితీష్, ప్రభాకర్, రవియాదవ్, నరేందర్‌గౌడ్, శ్రీనాథ్, సాయియాదవ్, అజ్జు, పాండు, వంశీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు అభిమాన పాత్రుడు రసమయి రాము

-మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేణుగోపాలచారి

చిక్కడపల్లి, జూన్ 22 ప్రభాతవార్త: సాంస్కృతిక సంస్థలలో అత్యంత నాణ్యమైన కార్యక్రమాలను రసమయి ఆర్ట్స్ ద్వారా నిర్వహిస్తున్న ఎంకె.రాము పూర్వ ముఖ్యమంత్రి విఖ్యాత నటుడు ఎన్టీఆర్‌కు అభిమానపాత్రుడు, ఇష్టుడు అని మాజీ కేంద్ర మంత్రి, తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో ఎనీఆర్ కోసం వేచి చూస్తూ ఉండగా రాము మాత్రం నేరుగా రామారావు వద్దకు వెళ్లివచ్చేవారని నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో స్వరసుధార్చురి సాంస్కృతిక సేవా సంస్థ అధినేత ఎస్పి.త్యాగరాజు ఆధ్వర్యంలో రసమయి సంస్థ అధినేత, ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె.రాముకు 'స్వరసుధార్చురి' బిరుదును అందించి ఆత్మీయంగా సత్కరించి అభినందించే కార్యక్రమం ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ చిల్లారాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇదే కార్యక్రమంలో విఖ్యాత గాయకుడు డాక్టర్ ఎస్పీ.బాలసుబ్రహ్మణ్యం 77వ జయంతి సందర్భంగా సంగీతభరితంగా నిర్వహించారు. ప్రముఖ గాయనీ పద్మశ్రీ సహగాయకులు భరద్వాజ్, చింతలపాటి సురేశ్, త్యాగరాజులతో కలిసి బాలు, సుశీల, చిత్ర, జానకీ,వాణీజయరామ్‌లతో కలిసి పాడిన యుగళ గీతాలను గానం చేశారు. వేణుగోపాలాచారి మాట్లాడుతూ గీత రచయిత రాము ఎంతో అద్భుతంగా గీతరచయితగా పేరును సంపాదించారన్నారు. సత్కారం పొందిన ఎంకె.రాము మాట్లాడుతూ తాను రాసిన గీతాలు బాలు పాడారని, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమ సంస్థ కార్యక్రమాలకు 20సార్లు వచ్చారని తెలిపారు. ప్రముఖ నాట్యగురువు నిర్మల ప్రభాకర్ పాల్గొన్నారు.

రామును సత్కరిస్తున్న మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న భూపతిరెడ్డి

కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా

కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

పేట్‌బషీరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కేసీఆర్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉషోదయ టవర్స్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సా రెడ్డి భూపతిరెడ్డి, చిలుక మధుసూధన్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు తెలం గాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందని మండిపడ్డారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంద విద్య, ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఇంటికి ఒకఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి,12శాతం గిరిజన్,ముస్లిం రిజర్వేషన్లు వంటి పథకాలు అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను సీఎం కేసీఆర్ తప్పుడు హమీలతో మోసం చేశారని ధ్వజమెత్తా రు. అంతేకాకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట తెలంగాణ ప్రజల ధనాన్ని వృధా చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలం దరు కేసీఆర్‌కు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ-బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,కుత్బుల్లాపూర్ మండల మాజీ అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి,కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్,జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

జీడిమెట్ల, జూన్ 22 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజులరామారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, బీజేపి నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ గురువారం ఇంటింటికి బీజేపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనలో జరగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేపట్టారు. స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హమీ ఇచ్చారు. అనంతరం గాజుల రామారం చౌరాస్తాలో బీజేపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కూన శ్రీనివాస్‌గౌడ్, సాయినాథ్, రాజిరెడ్డి, సాగర్, ఇంద్రసేనారెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలో దేశం నెంబర్ వన్

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కెండేయనగర్‌లో గురువారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పరిపాలనలో చేపట్టిన సంక్షేమం కార్యక్రమాలు, అభివృద్ధి పనులు గురించి ప్రజలకు కరపత్రాలు అందజేశారు. అ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత దేశం అన్ని రంగాలలో నెంబర్ వన్ దేశంగా అవతరించిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు జనార్థన్,ధనలక్ష్మీ, నవారు మురళీ, చింటూ రమేష్ రెడ్డి,బుచ్చి రెడ్డి, ఎల్‌వి రెడ్డి,నరి ంహ్మ,అభిలాష్ యాదవ్ పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం చారిత్రక అవసరం

హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు. గురువారం అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని డీడీ కాలనీలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 16లో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసి కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం 9 ఏండ్ల కాలంలో చేస

తెలంగాణ అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం : మంత్రి

ఆచార్య జయశంకర్ భారీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సబితాఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జూన్ 22 ప్రభాతవార్త: సూర్యచంద్రులు ఉన్నంత వరకు తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయంగా ఉంటాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ సంద చెరువు కట్టపై గల అమరవీరుల స్థూపం వద్ద అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అమర వీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించి రాష్ట్రం కోసం అమరులైన వారికి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని అన్నారు. వారి త్యాగాల వల్లే తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల సాకారమైందని తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహావిష్కరణ... కాగా నియోజకవర్గంలోని బాలాపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్‌సార్ భారీ విగ్రహాన్ని మంత్రి సబితారెడ్డి ఆవిష్కరించి ఉద్యమానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ ముడావత్ దుర్గాదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు, డిఇఇ గోపినాథ్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పంతంగి మాధవి వెంకటేశ్వర్‌రావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, పద్మారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులతో పాటు బడంగ్‌పేట్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న మల్కాజిగిరి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు..

నేరెడ్‌మెట్, జూన్ 22 ప్రభాతవార్త : విధి నిర్వహణలో ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా, విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్న మల్కాజిగిరి మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు స్థానిక ప్రజల్లో మంచి అభిమానాన్ని పెంచుకుంటున్నాడు. ఓల్డ్ నేరెడ్‌మెట్ ప్రాంతానికి చెందిన కార్తిక్ అనే వికలాంగుడు కుల, ఆదాయ దృవీకరణ పత్రాల కోసం నాలుగు రోజుల క్రితం మీసేవా దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. తనకు సహాయం చేసే వారు ఎవ్వరు లేకపోవడంతో ఒలా బైక్‌ను బుక్ చేసుకొని ప్రతి రోజు కార్యాలయం చుట్టూ తిరిగేవాడన్నారు. అయినప్పటికి అవుతుందనే ధైర్యంతో గురువారం సైతం కార్యాలయానికి రావడంతో అదే సమయంలో కార్యాలయానికి వస్తున్న తహశిల్దార్ వెంకటేశ్వర్లు చూసి అతన్ని విషయం అడడగా విషయం మొత్తం తెలిపాడు. దీంతో తహశిల్దార్ వెంకటేశ్వర్లు వెంటనే ఆర్.ఐ, ఉప తహశిల్దార్‌లతో రిపోర్ట్ రాయించి ఐదు నిమిషాల్లోనే దృవపత్రాలను తీసుకువచ్చి మరి ఆ వికలాంగ దరఖాస్తుదారుడికి అందించిన సంఘటన చూసిన స్థానికులు ఆశ్చర్యపోయారు. తహశిల్దార్ వెంకటేశ్వర్లు ఇటీవల ఉత్తమఉద్యోగిగా అవార్డు అందుకోవడం విశేషం. తాను ఎక్కడ ఉద్యోగం చేసిన ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకుంటానని ఆయన తెలిపారు.

బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ఎక్కువ: అందెల శ్రీరాములు యాదవ్

కేంద్ర పథకాలను ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతున్న అందెల

సరూర్‌నగర్, జూన్ 22 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి తక్కువ ప్రచార ఆర్భాటం ఎక్కువని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గంలో గడప గడపకు బిజెపి పేరిట మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్‌లో కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరిట ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని నిప్పులు చెరిగారు. ఎన్నికలకుముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్‌లో కబ్జాలు, అవినీతి చేసే వారే ఉన్నారని అందెల ఆరోపించారు. తెలంగాణలో బిజెపి పాలన వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో శంకర్‌రెడ్డి ప్రచారం... మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బాలాపూర్‌లో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీల్లో పాదయాత్రలు చేస్తూ ఆయన పథకాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హౌస్ అరెస్టులా... జక్కిడి

మన్సూరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా అంటూ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. టిపిసిసి పిలుపుమేరకు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ మలిదశ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహం దగ్గర నిర్వహించనున్న దగాదశాబ్ది రావణవధ కార్యక్రమానికి వెళ్లకుండా గురువారం ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జక్కిడి మాట్లాడుతూ అమరుల త్యాగాలను చూసి చెల్లించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే బందిపోటు దొంగల కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రోటోకాల్ పాటించకుండా వారి పార్టీ నాయకులను స్టేజీల పైన కూర్చోబెట్టి అధికారులను అవమానపరుస్తున్నారని అన్నారు. కెసిఆర్ ఏం సాధించావని ఈ దశాబ్ది ఉత్సవాలు అమరుల కుటుంబాలను రోడ్ల పైన పడేట్టు చేసినందుకా, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుల ఊబిలో దింపినందుకా, మీ కుటుంబ ఆస్తులను పెంచుకున్నందుకా అంటూ ప్రశ్నించారు. ఉద్యమకారులను, అమరవీరులను అవమానపరిచి తెలంగాణ ద్రోహులను పంచన చేర్చుకున్న నీకు బుద్ధి చెప్పే సమయం త్వరలోనే ఉంది అంటూ హెచ్చరించారు. ఎల్బీనగర్‌లో ఎమ్మెల్యే ఆగడాలు రోజురోజుకు హద్దు మీరుతున్నాయని అన్నారు. సుధీర్‌రెడ్డి గుర్తుంచుకో నీ రాజకీయ ప్రస్థానం ఎలా మొదలైందో వచ్చే ఎన్నికలలో నిన్ను ఓడించి అదేవిధంగా ఎక్కడి నుంచి వచ్చావో అక్కడికే పంపిస్తానంటూ సవాల్ విసిరారు.

ఘనంగా ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు

ఆషాఢమాస తొలి బోనం అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

తుర్కయాంజాల్, జూన్ 22 ప్రభాతవార్త: తుర్కయంజాల్‌మున్సిపాలిటీ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో తుర్కయంజాల్ కట్టమైసమ్మ ఆలయంలో సాంప్రదాయబద్ధంగా ఆషాడ మాస తొలి బోనాన్ని దేవతకు కుమ్మరులు సమర్పించి, అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వండిన పదార్థాలు మట్టి కుండలో పెట్టి అమ్మవారికి సమర్పించడం ఆచారమని కృతయుగం నుండి నేటివరకు అమ్మవారికి మట్టికుండలో బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని సంఘం అధ్యక్షులు కామిశెట్టి కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ అన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శి కామిశెట్టి యాదగిరి, మల్లేష్, అశోక్‌కుమార్, శ్రీశైలం, రవిదాసు, రామకృష్ణ, ఆనంద్, సంఘ సబ్యులు కామిశెట్టి దాసు, కామిశెట్టి సాంబయ్య, కామిశెట్టి రవి. కామిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సెక్రటేరియట్ తరలివెళ్లిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వాహనంపై వెళ్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, జూన్ 22 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ కార్యక్రమం సెక్రటేరియట్‌దగ్గర నిర్వహిస్తుండగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి సెక్రటేరియట్ వరకు భారీ ర్యాలీతో నినాదాలు చేస్తూ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం : చెకొలేకర్ శ్రీనివాస్

చెకొలేకర్ ర్యాలీని అడ్డుకుని దిష్టిబొమ్మను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మలక్‌పేట, జూన్ 22 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని మలక్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, టిపిసిసి ప్రధానకార్యదర్శి చెకొలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూ దశాబ్ది దగా ఉత్సవాలుగా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఉత్సవాలను నిరసిస్తూ ఆయన ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను ఊరేగిస్తూ సలీంనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తుండగా మలక్‌పేట పోలీసులు అడ్డుకుని దిష్టి బొమ్మను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చెకొలేకర్ ర్యాలీగా సైదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయానికి తరలివెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఉచిత పథకాలు ప్రజలకు ఇవ్వకుండా దగా చేసినందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం తీరుపట్ల నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యాదిలాల్, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

హయత్‌నగర్, జూన్ 22 ప్రభాతవార్త : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఎ.లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా... ఆసుపత్రిలో వైద్యానికి 32 వేల రూపాయలు ఖర్చవుతాయని వైద్యులు తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా కుటుంబ సభ్యులు విషయాన్ని టీఆర్ఎస్ మున్సిపాలిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు చెరుకూరి రేణుక, నాయకులు చెరుకూరి జగన్‌కు విన్నవించగా.. వారు పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య ఖర్చులకు సంబంధించిన మొత్తాన్ని మంజూరు చేయించారు. ఈ మేరకు సదరు 32వేల రూపాయల చెక్కును జగన్ బాధితురాలికి అందించారు.

అమరుల త్యాగాలు గొప్పవి : చైర్‌పర్సన్ అనురాధ

సంస్మరణ కార్యక్రమంలో అమరులకు నివాలులర్పిస్తున్న అనురాధ తదితరులు

తుర్కయాంజాల్, జూన్ 22 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజైన అమరుల త్యాగాలు మరువలేనివని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవరణ దశాబ్ది ఉత్సవాల చివరి రోజు అమరుల సంస్మరణ కార్యక్రమంలో చైర్‌పర్సన్ తన సందేశాన్ని వినిపించారు. అనంతరం అమరులకు 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మున్సిపాలిటీలో కొత్తగా కొనుగోలు చేసిన ఫాగింగ్ ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ సాబేర్ అలి, టీపీసీసీ కార్యదర్శి కొత్తకుర్మా శివకుమార్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు వేముల అమరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మ శివకుమార్, బిఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్, కౌన్సిలర్లు తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, పుల్ల గుర్రం కీర్తన విజయానంద రెడ్డి, గుండా భాగ్యమ్మ ధనరాజ్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, నాయకులు కాకుమాను చెన్నయ్య, సిబ్బంది కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నేడు కొత్తపేటలో ఉచిత ఆరోగ్య శిబిరం : విజయరంగ

ఎల్.బి.నగర్, జూన్ 22 ప్రభాతవార్త : కొత్తపేట బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ నివాసం వద్ద శుక్రవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కొత్తపేట లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బి. విజయరంగా తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ చైతన్యపురి సంయుక్తంగా ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా హెల్త్ క్యాంప్‌లో ఉచిత డయాబెటిక్ పరీక్షలు, గుండె పరీక్షలు, కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతుకు సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. అలాగే హరితహారంలో భాగంగా ఉచితంగా తులసి మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సిఎం కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి : హోంమంత్రి

ర్యాలీని ప్రారంభిస్తున్న హోంమంత్రి , చిత్రంలో ఆజం అలీ, అనితానాయక్

మలక్‌పేట, జూన్ 22 ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్దిఉత్సవాలలో భాగంగా తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మలక్‌పేట నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని అజంపురలో హోంమంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కెసిఆర్ అభివృద్ధి దిశగా తీసుకువెళుతున్నామన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానిస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమంకోసం కృషి చేస్తూ రైతుబంధు వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతికి పాటుపడుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దేశంలోనే నెంబర్ వన్ సిఎం కెసిఆర్ అన్ని అన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చక్కగా సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలతరెడ్డి, తీగల సునరితారెడ్డి, సామ స్వప్న, నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అనితానాయక్, వైస్ ఛైర్మన్ భూమేష్, డైరెక్టర్లు లలిత,నరేష్,రాముయాదవ్, బట్టిగిరి విద్యానంద్, ఎజాస్, అభిషేకం, నాయకులు సామ సుందర్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, తీగల అజిత్‌రెడ్డి, వంజరి ప్రవీణ్‌కుమార్, హయత్ హుస్సేన్ హబీబ్, జగన్, పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, చల్లూరి రఘునందన్‌రెడ్డి, గౌర శశిధర్, మహేష్‌కుమార్, పగిళ్ల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

అమరవీరుల స్థూపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి తదితరులు

మల్కాజిగిరి, జూన్ 22 ప్రభాతవార్త : మౌలాలి డివిజన్ పరిధిలోని చౌరస్తాలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జెండా ఆవిష్కరణ చేసి అమర వీరుల స్థూపాన్ని ప్రారంభించారు. అదే విధంగా ఆనంద్‌భాగ్ ఆర్‌యుబి దగ్గర సాయి బాబా దేవాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, సునీతరామాయాదవ్, మీనాఉపేందర్‌రెడ్డి, మాజీకార్పొరేటర్ జగదీష్‌గౌడ్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, ఎండి. ఉస్మాన్, ఆమీనుద్దిన్, జివిన్‌వి సతిష్‌కుమార్, గుండా నిరంజన్, రామూ యాదవ్, ఉపేందర్‌రెడ్డి, భాగ్యనంద్‌రావు, సంతోష్ రాందాస్, మోహన్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నహీంఖాన్, జోగు శ్రీనివాస్, ఆదినారాయణ, ఆలయ పూజారి సత్యపండిట్, ఆనంద్‌భాగ్ అసోసియేషన్ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి : శ్రీలతశోభన్‌రెడ్డి

అమరుడు రాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత

తార్నాక, జూన్ 20 ప్రభాతవార్త: అమరుల త్యాగాలు మరువలేనివని నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరిరోజైన అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిప్యూటీ మేయర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డితో కలిసి తార్నాకచౌరస్తాలో అమరుడు మోతె రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణవీరుడు అమరుడైన మోతె రాంరెడ్డి చిరస్మరణీయుడన్నారు.

తార్నాక నుంచి ర్యాలీగా తరలివెళ్లిన నేతలు... తార్నాకనుంచి ట్యాంక్ బండ్ వరకు డిప్యూటీ మేయర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అమరుల స్మారక కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, ప్రసన్న లక్ష్మి, రాసురి సునిత, కంది శైలజతో పాటు పలువురు తరలివెళ్లారు.

హయత్‌నగర్ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

హయత్‌నగర్, జూన్ 22 ప్రభాతవార్త : హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర సహాయ ఆచార్యులు బి.శ్రీనివాస్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి జంతుశాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నారు. సరోజినీనాయుడు వనితా మహావిద్యాలయాకు చెందిన రిటైర్డ్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ డా.కొండా సత్య పరమేశ్వర్ పర్యవేక్షణలో కంపారిటివ్ స్టడీస్ ఆన్ ఫిజికో-కెమికల్ పారామీటర్స్ అండ్ ఇక్తియోఫానా ఆఫ్ త్రీ మైనర్ రిజర్వాయర్స్ ఇన్ నాగర్ కర్నూల్ అండ్ వనపర్తి డిస్ట్రిక్ట్స్ ఇన్ తెలంగాణ , ఇండియా అనే అంశంపై ఆయన పీహెచ్‌డీ పూర్తిచేశారు. ఈ పరిశోధనలో భాగంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలను కూడా ప్రచురించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జోత్స్నప్రభ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

సాయిస్థలిలో ఉచిత వైద్య శిబిరానికి స్పందన



కంటి వైద్య శిబిరంలో రోగికి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పనస్థలిపురం, జూన్ 22 ప్రభాతవార్త : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్‌ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్,సాయిస్థలి సేవా ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో సాయిబాబా మందిర ప్రాంగణంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో ఓజోన్ ఆసుపత్రి వైద్యులు ఉచితంగా షుగర్, బిపి, కంటి పరీక్షలు నిర్వహించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అదేవిధంగా విన్‌విజన్ ఆసుపత్రి వైద్యులు 85 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో జలమండలి, జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీవాసులు, పూజారులు వైద్యసేవలను వినియోగించుకున్నారు. తరచుగా ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించి, ప్రజలకు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పిస్తున్న ఓజోన్ ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజేందర్‌రెడ్డి, జెఎల్ నారాయణ, వేణుగోపాల్, నాగరాజు, రామ్మోహన్, కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు సత్య నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనంతో బిఆర్ఎస్ ప్రచారం : మేయర్ పారిజాత

నాదర్‌గుల్‌లో సిఎం దిష్టిబొమ్మను దహనం చేసిన పారిజాత తదితరులు

సరూర్‌నగర్, జూన్ 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరిట సిఎం కెసిఆర్ దాదాపు 200 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసి ఎన్నికలకు ముందు రాజకీయ ప్రచారానికి వాడుకున్నారని టిపిసిసి ప్రచార కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ధ్వజమెత్తారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణలో దశాబ్ది దగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు, కార్యకర్తలతో కలిసి పారిజాత సిఎం దిష్టిబొమ్మ ను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్నవి దశాబ్ది ఉత్సవాలు కావనీ దశాబ్దకాలంపాటు జరుగుతున్న దగా అని మండిపడ్డారు. గత 21 రోజులుగా ఉత్సవాల పేరిట అధికార యంత్రాంగాన్ని పని చేయకుండా పరిపాలనను స్తంభింపజేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌ను ఫాంహౌసుకే పరిమితం చేయాలని ప్రజలు డిసైడ్ అయ్యారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబు, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, చిగిరింత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌నింగని జంగయ్య, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, సుభాన్‌యాదవ్, అమృతానాయుడు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.